# సంస్థ భవిష్యత్ కార్మికులతోనే..

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 14: సింగరేణి సంస్థ భవిష్యత్ కార్మికులతోనే ముడిపడి ఉందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ పేర్కొన్నారు. ఆర్జీ-2 జీఎం ఎల్వీ సూర్యనారాయణతో కలిసి సోమవారం ఓసీపీ-3 ప్రాజెక్టుపై ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర అంశంపై డివిజన్ పరిధిలోని ఉద్యోగులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఏరియా జీఎంతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ప్రారంభించి, మాట్లాడారు. సింగరేణి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సంస్థ మరింత అభివృద్ధి చెందాలంటే కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. ఇక్కడ ఏసీపీ ఎం రమేశ్, గుర్తింపు ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి జీగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి, ప్రాజెక్టు అధికారి మధుసూధన్, ఎస్ఓటూ జీఎం సంతోష్‌కుమార్, మేనేజర్ భరత్‌కుమార్, డీజీఎం(ప) ఎస్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

***జీడీకె 11ఇంక్లైన్‌లో బడకాన..***

గోదావరిఖని, అక్టోబర్ 14: జీడీకె 11 ఇంక్లైన్ ఆవరణలో సోమవారం ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర పేరిట బడకాన అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, విశిష్ట అతిథులుగా గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ పాల్గొన్నారు. ఇక్కడ గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, అధికారుల సంఘం ఆర్జీ-1 అధ్యక్షుడు బీ మల్లేశం, మేనేజర్, సంక్షేమాధికారి రవీందర్, తదితరులు ఉన్నారు.

- సింగరేణిలో నిరుద్యోగ యువతకు ఉపాధి
- రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



యైటింక్లయిన్‌కాలనీ: మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

## నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గోదావరిఖని, అక్టోబర్ 14: నైపుణ్యత కలిగిన ఉపాధి శిక్షణ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉపాధి శిక్షణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి హాజరై, మాట్లాడారు. యువతకు నైపుణ్యత శిక్షణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ, జీఎంఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో 150మంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రామగుండం ప్రాంతంలో ఉన్న ఎన్టీపీసీ, సింగరేణి, మెడికల్ కళాశాల, ఆర్ఎఫ్‌సీఎల్‌లో స్థానికులకు ఉపాధి కల్పించేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఇక్కడ సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, రామగుండం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం రమేశ్, ఆర్జీ-1 సీఎంఓఏఐ అధ్యక్షుడు మల్లేశం, ఎస్ఈడబ్ల్యూ అధ్యక్షుడు అనిత లలిత్‌కుమార్ ఉన్నారు.


BLOCK BUSTER నేడే చూడండి



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15

BLOCKBUSTER HIT.. నేడే చూడండి




సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (టికెట్ ధర: 175/-,110/-,50/-) 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BLOCK BUSTER నేడే చూడండి




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

GLOBAL CINEMAS LLP




సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

THE BEST FAMILY ENTERTAINER




సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP